The First Telugu Bi-Weekly in Andhra Desa. The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు – దక్కను

GOLAKONDA PATRIKA HYDERABAD Dn.

సంపుటము ౫ } ప్రజోత్పత్తి నామ సంవత్సర వైశాఖ శు ౪ బుధవారము 22-4-31 { సంచిక ౩౨

కావలెను

ఈ క్రింది ప్రాంతములనుండి గోలకొండ పత్రికకు వార్తలువ్రాయు విలేఖరులు కావలయును.

౧. వనపర్తి సంస్థానము

౨. గద్వాల ,,

౩. ఆత్మకూరు ,,

౪. కొల్లాపూరు ,,

౫. రాయచూరు (టవున్)

౬. మహబూబాదు ,,

౭. మహబూబునగరము ,,

ఆయా ప్రాంతములవారు విలేఖరులుగా నుండగోరిన మాకు తెలుపప్రార్థితులు.

సంపాదకుడు

గోలకొండ పత్రిక హైద్రాబాదు

మన పురపాలక సంఘము

(ఒక పౌరుడు)

మన పురపాలక సంఘము ఉండియు లేని సమానముగా యున్నది. దీనివలన నగర ప్రజలకు తగినలాభము గలుగుట లేదని సభాచర్చల వలన విదితమగు చున్నది. దీని కంతకును సంఘము నకు తగిన యధికారములు లేకుండుటయు, ప్రతికార్యమునందును ప్రభుత్వమువారు జోక్యమును గలిగించుకొనుటయు కారణములు. ఈ సంఘమునకు సంబంధించిన ఉద్యోగుల నియామకాధికారము లేకుండుటయుండ తుదకు ఉద్యోగుల మార్పులందును, ఒకవేళ ఏదేని తాత్కాలిక నియామకాధికారముకూడ ప్రభుత్వమువారే తమయాధీనమం దుంచినారు. పురపారిశుధ్యమునకును, ఆరోగ్యమునకును, ప్రజాశ్రేయమునకును మూలములగు నీయుద్యోగములు సంఘసభ్యుల యాధీనమున నుండనిచో నిక వారొనర్చున దేమిగలదు? సంఘమేమిటికి? ఈ కారణముచేతనే సుమారు తొమ్మిది నెలలక్రింద సమావేశమైన నొకసభలో సంఘసభ్యు లందరును గలసి తమకు సరియైన యధికారముల నొసగవలెననియు, లేకున్న సంఘముండియు ప్రయోజనము లేదనియు నొక విజ్ఞప్తి నంపుకొనిరి. కాని దానిఫలిత మిదివరకు తేలలేదు. దీనికొరకు, సభ్యు లెన్నియో ప్రయత్నముల నొనర్చు చున్నారు, కాని ఫలితము మాత్రము తేలుటకు సంవత్సరములు గడచిపోవు చున్నవి

ఇక సంఘాధ్యక్షుల గూర్చియు, సంఘసభ్యుల గూర్చియు కొంత విచారింతము. సంఘాధ్యక్షులగు రాజకీయశాఖా మంత్రులు సంఘసమావేశములలో పాల్గొనరు. దీనికై సంఘసభ్యులు వారిని పాల్గొనవలెనని కోరగా కొన్నిదినముల క్రిందవా రొక ముఱాసిలాను వ్రాసిరి. అందువారు సమావేశములో పాల్గొన జాలని కారణములను రెండింటిని తెల్పిరి. ఒకటి సంఘాభిప్రాయములను తమ (అధ్యక్షుల) అభిప్రాయములను, వేర్వేరుగా నుంచుట. ఇంకొకటి అధ్యక్షులగు తాము సంఘాభిప్రాయములకు లోబడక స్వతంత్రులై యుండుట దీనికి తోడుగ వీరు సంఘముయొక్క అధికారమునుగూడ విశదీకరించిరి. అందు సంఘము ఉద్యోగుల నియమించ జాలదనియు, ఇతర విషయములలో సంఘము తన అధికార రీత్యాచేసిన కార్యములందు ప్రభుత్వమువారు జోక్యము గల్పించుకొనదనియు, సూచింపబడెను.

రాజకీయ శాఖా మంత్రులు తెల్పిన రెండు కారణములును గమనార్హములే. ఒకవేళ నేదేని సంఘమునకు కొందరు సభ్యులుండి దానికొక యధ్యక్షుడున్నా నా సంఘాధ్యక్షుడు తమయభిప్రాయమును ఆసంఘాభిప్రాయముతో వేరుగను. స్వతంత్రముగను నుంచుకొన జాలునా? ఇకనా సంఘమునకు భారకులెవరు? ఒకవేళ నా సంఘముచే నేదేని తప్పొప్పులు జరిగినచో బాధ్యులెవరు? ప్రతి సంఘమునకును నొక యధ్యక్షుడుండి, వారికి సలహా నొసగుటకును, యుక్తాయుక్తాలోచన చేయుటకును, కొందరు సభ్యులను నియమింపబడుచుందురు. అందు సర్వాధికారియై, కర్తవ్యకర్మలకును, మంచిచెడ్డలకును బాధ్యతను వహించు అధ్యక్షుడే తాను సంఘాభిప్రాయములకు వేరుగా నుండునన్నచో నా సంఘము మెలగుట యెట్లు? ఇంకొక విషయమేమన సంఘోపాధ్యక్షు డున్నాడుగదా నికయధ్యక్షుడెందుకను విషయము. సంఘోపాధ్యక్షుడు అధ్యక్షుడే లేని అనివార్య కారణములవలనను, గ్రామాంతరమున నుండుటచేతను రాజాలకుండిన అధ్యక్ష భారమును వహించును. తక్కిన సమయమందును అందాతడు అధ్యక్షునికి సహకారియై పనిచేయును. కాని ఎల్లప్పుడు అధ్యక్షుడు సభలలో పాల్గొనకుండ రాదు. ఇట్టి యాచారము ఎచ్చట నున్నట్లును తోచదు. ఇంకొక విషయము ఉద్యోగనియామకము. సంఘమునకు తనయిష్ట ప్రకారము ఉద్యోగుల నియమించు అధికారముండనంతవరకు నా సంఘోద్యోగములు కొనసాగించుటకు వీలుండదు. కావుననే యధికారము సంఘమునకు తప్పక యొసగవలయును

ఇక సభ్యులనుగూర్చి యొక్కింత విచారింతము. వీరు ప్రజలచే నెన్నుకొనబడు వారుకారు. ప్రభుత్వ నియోజితులు. వీరిలో చాలమంది యుద్యోగులే కలరు. అంతేకాక వీరికి కొన్ని వీధులు పారిశుద్ధ్యము సరిగా నుంచుట కొప్పగింపబడు. కాని వీరిట్లు ఒనరించు చున్నట్లు తోచుటలేదు. కొందరికి తామే వీధుల పారిశుద్ధ్యము గమనించ వలసినదియు తెలియదు. కావున సభ్యులికముందైనను తమతమ వీధుల పారిశుద్ధ్యమును సరిగా గమనించెదరని విశ్వసించుచు సంఘాధ్యక్షులు వీరు ఏమిచేయునదియు పరీక్షించ వలయుననియు సూచించుచు పురపాలక సంఘము ప్రజాశ్రేయమునకై ప్రయత్నించు గాకయని కోరుచున్నాను. ఇంతేగాక ప్రభుత్వమువారు సంఘమునకు సరియగు నధికారము నొసగెదరు గాక!

జమీందారుల సంఘము

ఈ సంఘము ఖుర్దాదు నెల ౫ వ తేది రాత్రి ౯ గంటలకు మ॥ రా॥ శ్రీ జన్నారెడ్డి వెంకటరెడ్డి గారి యధ్యక్షత క్రింద సమావేశమయ్యెను తాలూకాలోని పలుప్రాంతముల నుండి దాదాపు పది ముగ్గురు ప్రముఖులు సభ నలంకరించి కార్యక్రమమున పాల్గొనిరి.

అర్దిబెహెస్తు ౬ వ తారీఖున నియమితులగు కార్యనిర్వాహక సభ్యులుగాక మ॥ రా॥ జన్నారెడ్డి చిన్నకృష్ణారెడ్డి, నూకల జగన్నాథరెడ్డి (పిండిప్రోలు) పింగిలి వెంకటరామారావు (పూసపల్లి) గార్లనుగూడ కార్యనిర్వాహక వర్గమున సభ్యులుగా ఎన్నుకొనిరి. శ్రీయుతులు కొండపల్లి గోపాలరావు గారు వకీల్ తాము సిద్ధపరచిన చిత్తునియమములను సభవారి యెదుట నివేదించిరి. సభ్యులు కొన్ని సవరణల నుపపాదించిరి పునర్విమర్శనకై ౧౫ ఖుర్దాద్ జరుగు సభయందు నివేదింప వలెనని తీర్మానించిరి శ్రీయుతులు జన్నారెడ్డి వెంకటరెడ్డి గారు సంఘమునకు తాము వాగ్దానమొనర్చిన స్వంత భవనము పూర్తియగు వరకు కొత్త బాజారులోనున్న తమ స్వంత గృహమును ఉచితముగా నిచ్చియున్నారు అందధిక పత్రికను తెప్పించి యిచ్చెదమని వాగ్దాన మొనర్చియున్నారు. భృత్యు నివేతనమును భరించుటకు గూడ వాగ్దాన మొనర్చియున్నారు, శ్రీయుతులు నూకల జగన్నాథరెడ్డి గారు గోలకొండ పత్రిక సాంవత్సరిక చందా నిచ్చినారు. కనుక శ్రీయుత వెంకటరెడ్డి గారికిని నూకల జగన్నాథరెడ్డి (పిండిప్రోలు) గారికిని సభ్యులు కృతజ్ఞతా వందనము లర్పించిరి. అంతట కార్యక్రమము ముగిసెను.

ఇట్లు
మాదిరాజు నాగభూషణరావు.
కార్యదర్శి

అపరగాంధీ జీవిత సంగ్రహము

పెషావరు వాస్తవ్యులగు ఖాన్ సాహెబు అబ్దుల్ గఫార్ ఖాన్ గారు భారత జాతీయ రంగమునందు శ్రేష్ఠతరమగు స్థానమును సంపాదించిరి. వారు, మహమ్మదీయ సంఘమునకు చెందిన పఠాను శాఖవారు. 'ఖుదాయీ ఖిద్మత్‌గార్' సమ్మేళనము [illegible] అహింసాతత్వ స్థాపన ప్రచారమునకును చేసిన ప్రయత్నములు [illegible] కాంగ్రెసు వంటివి అందరి దృష్టిని వారియెడ కేంద్రీకరింప జేసినవి. వారి జీవితము, ధరించిన [illegible] విధమగు ఖద్దరు వస్త్రములు కూడ జన దృష్టిని ఆకర్షించెను. వారి నిష్కపటపు వాక్కులు, నిరాడంబరమును, సర్వజన కల్యాణమునకై వినియోగింపబడిన స్వార్థ రహితము, మొదలగునవన్నియు వారికి 'ఫ్రాంటియర్ గాంధి' ((ప్రాంత్య దేశపు గాంధి) అను బిరుదనామము నొసంగ జేసినవి.

బాల్యము విద్యాభ్యాసము

పెషావరు జిల్లాలోనున్న ఉత్మానుజాయి అను గ్రామము ఖానుసాహెబు అబ్దుల్ గఫార్ ఖానుగారి జన్మస్థానము. వీరి తండ్రిగారి పేరు బెహిరాంఖాన్. మొహమ్మదుజాయి శాఖలోని ముఖ్యులైనవారిలో వీరొకరు, మసీదులో మతానుసారము విద్యాభ్యాసము జరిగిన పిమ్మట వీరు పెషావరు మిషను హైస్కూలులో చదివిరి. [illegible] మిషను [illegible] యింగ్లీషు విద్యాభ్యాసము [illegible] వీరి [illegible] పరిజ్ఞానమును వెల్లడి చేయుచున్నది. [illegible] విధముగ నున్నను యీ [illegible] అవలంబించ బడెను. ఆ కాలమునందు యింగ్లీషు చదువు [illegible] నిషేధింపబడెను. వారి గ్రామమునందే యింగ్లీషు విద్యాభ్యాసము చేసిన వారిలో ఖాను సాహెబు గారును వారి సోదరులును మొదటివారు. ప్రవేశ పరీక్షవరకు ఖాను సాహెబు చదివిరి. ౧౯౦౯ వ సంవత్సరమున ఖాను సాహెబు అన్నగారగు డాక్టరు ఖాన్ సాహెబు ఎం. డి. యింగ్లండునకు వైద్యవిద్య నభ్యసించుటకు వెడలిరి. ఇంగ్లాండునకు విద్య నభ్యసించుటకు గాను అన్నగారివద్దకు చిన్న ఖానుగారిని పంప నుద్దేశింప బడెను. కొన్ని అనుకూలపు నియమముల [illegible] ౧౯౧౯ వ సంవత్సరమున యిండియన్ సైన్యమునందు [illegible] పదవి [illegible] బడెను. భారత సైన్యమునందు [illegible] జాతీయ విభేదము కారణముగా [illegible] వినిపించి [illegible].

దేశహిత జీవి తారంభము

ట్రిపోలీ యుద్ధమునందు టర్కీ దేశస్థులతో [illegible] దుచున్న తురుష్కులకు సహాయపడు నేర్పాటులను చేయుటతో ౧౯౧౧ వ సంవత్సరమున తన ౨౧ వ సంవత్సరమున ఖానుగారు తన దేశసేవా కార్యమును ప్రారంభించిరి. ఆమరుసటి సంవత్సరము తన గ్రామమునందు జాతీయ పాఠశాలనొకదానిని స్థాపించిరి. ౧౯౧౫ వ సంవత్సరమున విరోధము [illegible] ప్రారంభమయిన తరువాత యీ పాఠశాల బలవంతముగ మూసి వేయించ బడెను. అందలి యుపాధ్యాయులు అరెస్టు చేయబడిరి. ఎంతయో కష్టముపై ఖానుగారు యుక్తి [illegible] తప్పించుకొనిరి. ఇటువంటి [illegible] పర్యవసానముగ వరరాష్ట్ర [illegible] వలన కలుగు కష్టనష్టముల [illegible] కలిగెను. అప్పటినుండి ప్రజలలో రాజకీయ జ్ఞానము కలిగించు ప్రయత్నములను బూనుకొనిరి. ఈ ఉద్దేశముతో పర్యటనము చేయుచు రాజకీయావస్థల గూర్చి ప్రజలతో చర్చించుచుండిరి.

రౌలటు శాసనాందోళనము

౧౯౧౯ వ సంవత్సరము రౌలటు శాసనమునకు వెంటనే ఆందోళన మారంభ మయ్యెను. ఈ ఆందోళన వీరి [illegible] చెను. ఈ సమయమునందే గాంధిగారిని గురించియు వారి సాత్విక నిరోధోద్యమము గురించియు ఖానుగారు తెలిసికొనగలిగిరి. ఈ సందర్భమున యుత్మానుజాయిలో [illegible] సభలను జరిపినందుకు వీరు యుద్యోగస్థుల ఆగ్రహమునకు పాత్రులయిరి. సైనిక శాసనము వెంటనే ప్రకటింప బడెను. గ్రామ ప్రజలందరు నిరోధులుగ చేయబడిరి. ౧౯౦ [illegible] ఖానుగారు కూడ అరెస్టు చేయబడిరి. ౩౦౦౦౦ రూపాయల జుర్మానా యీ గ్రామముపై విధింపబడెను. మూడు నాలుగు మాసముల తరువాత ఖైదీలందరు విడిచి పెట్టబడిరి. గ్రామమునకు కలిగిన నష్టము మాత్రము అపరిమితము. నాటి [illegible] కారణమున [illegible] [illegible] అయ్యెను. తిరు [illegible] సందర్భమున ఖానుగారు ౧౯౨౧ వ సంవత్సరమున అరెస్టు కాబడి ఫ్రాంటియర్ క్రైమ్సు రెగ్యులేషన్ (ప్రాంత్యదేశ శాసనము) ౪౦ సెక్షన్ ప్రకారము ౩ సంవత్సరముల కఠిన శిక్షను విధింపబడెను. వారి విడుదల [illegible] ఫలితమున ప్రాంతీ దేశములందు, ముఖ్యముగ [illegible] ఖాన్ [illegible] ప్రాయమున వీరి మరియు [illegible]. వీరు విడుదలయయిన తరువాత కోకనాడలో జరిగిన కాంగ్రెసునకు హాజరయిరి. వీరు కాంగ్రెసునకు పోవుట కిదియే ప్రథమము అప్పటినుండి హిందూ దేశమందు జరుగు కార్యముల [illegible] పాల్గొనుచుండిరి. అఫ్గను స్థాన సందర్భమున గాంధిగారిని లక్నోలో ప్రథమముగ ౧౯౨౮ సంవత్సరమున కలసికొనిరి.

గుప్త్వాసం

(స్వకీయ విలేఖరి)

[illegible] కొందరు [illegible] హైకోర్టు న్యాయమూర్తులగు [illegible] [illegible] న్యాయవాదులతో వారికి కలుగుచున్న చిక్కులను గురించి సంభాషించిరి. కొందరు న్యాయవాదులు మున్సిఫు కోర్టులలో! మొదటి [illegible] కలిగిన వారిలో కొందరు జడ్జీలతో మాకు న్యాయవాదులు [illegible] ఉద్యోగస్థులు [illegible] గా గమనించి వారి విషయమై [illegible] యిక్కట్లు కలుగుచున్నవని తెలిపిరి. కొందరు ప్రతివాదులను [illegible] గాను న్యాయమూర్తులు [illegible] పరిమితులు [illegible] చేయుచున్నారనియు, యిట్లు జరుగుట యన్యాయమని నుడివిరి. కొందరు యిక్కడి న్యాయస్థానములు డిక్రీలు [illegible] సహాయము వారి [illegible] విషయముల ప్రకారము చేయుచున్నవని తెలిపిరి. ఇట్లు [illegible] న్యాయమూర్తులు, తాము ప్రధాన న్యాయస్థానమునందు తమతోడి న్యాయమూర్తులతో యీ సమస్యలపై సంప్రతించి న్యాయవాదుల చిక్కులను తొలగించుటకు తగిన ప్రయత్నములు తమచేత నైనంతవరకు గట్టిగా చేయుదుమని తెలిపిరి. తరువాత న్యాయవాదులచే [illegible] అల్పాహారపు విందు [illegible], కొందరు న్యాయవాదులతో కలసి [illegible] పరిస్థితుల విషయమై యుపన్యాసము [illegible] సభ రాత్రి ౭ గంటలకు ముగిసెను.

సహకార సంఘ సమావేశము లు

[illegible] సహకార [illegible] ఇక్కడికి సహకార సంఘముల పరీక్షా [illegible] సహకార సంఘముల గురించి విచారణలు సలిపిరి. సభలను సమావేశపరచి సహకారతత్వ వాస్తిని గురించి గంభీరోపన్యాసములు గావించిరి. [illegible] విద్యార్థులు సహకార సంఘముల [illegible] సహకారుల ఐక్యత [illegible] గొలుసు [illegible] సహాయము చేసిరి. వీరి కృషివలన కొంత [illegible] సంఘ [illegible], దానివలన కొందరికి లాభము కలిగినను [illegible] తాము కలుగుట లేదు.

సికింద్రాబాదునందు పికెటింగు

అరువురిని అరెస్టుచేసి, శిక్షించుట

తల్లి లోపల-కూతురు వెలుపల

కొందరు జామీనుపై వదలబడిరి

శ్రీమతి శేషమాంబగారి విచారణ

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౫:—నిన్నటిదినము రిమాండు జైలునకు పంపబడిన పికెటర్లు నేడు ౮ గంటలకు కోర్టునకు తేబడిరి. విచారణ జరుగునని ప్రజలు గుంపులు గుంపులుగా కోర్టునకు వచ్చిరి. కాని కేసు విచారణ మూడు గంటల వరకు కాలేదు

వలంటీరుల అరెస్టు

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౬.—నేటిదినము సాయంకాలము ౪ గంటలకు సికింద్రాబాదునందు ౧౨ వలంటీరులను పికెటింగు చేయుచుండగా పోలీసు వారు నిర్బంధించిరి వీరి విచారణ రేపు జరుగనున్నది

కఠిన శిక్షలు

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౭:—నేడు దయము ౧౧—౩౦ గంటల పగలు నిన్నటి దినమున అరెస్టు చేయబడిన వలంటీరుల కేసు విచారణ జరిగెను. పి. జె. అండర్సన్ ఎమ్. బి ఇ. మేజస్ట్రేటుగారు కేసు విచారణ గావించిరి. పదమూడవ ర సరు వలంటీరుల కేసు విచారణ జరిగెను. వీరందరును మేము శాంతియుతమైన పికెటింగు గావించితిమని తెలిపిరి కాని పోలీసు సబ్ ఇనిస్పెక్టరగు కన్నా మరియు ఇరువురు పోలీసు కానిస్టేబుల్సు, వలంటీరులు కోర్టునందు మహాత్మాగాంధీకి జై, అని యును ఇతర విధములైన కేకలు వేయుచుండుట వినిన, వలదని తెలిపినను వినకుండిరని సాక్ష్యము నిచ్చిరి దీనిపై మ్యాజిస్ట్రేటుగారు ౧౫ రోజుల కఠినశిక్ష విధించెను.

పోలీసువారల సాక్ష్యము

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౫:—నిన్నటి దినము సాయంకాల మరెస్టయిన వలంటీరుల విచారణ జరిగిన తరువాత, ఇతర వలంటీరుల విచారణ జరిగెను విచారణ సమయమున కోర్టునందు శాంతి ప్రబలి యుండెను కానిస్టేబుల్ నెంబరు ౨౬౯ మహమ్మద్ అజమ్ కానిస్టేబుల్ నెంబరు ౭౩౭ మహమ్మదు కరీం మరియు సబ్ ఇనిస్పెక్టరు కన్నన్ గారలు పికెటర్లు వీధులందు అల్లరి గావించుచుండిరనియు, వీధి నడచువారల అడ్డు తగిలిరని తెలిపిరి. నిందితులు సాక్షుల నెవ్వరిని విచ్చుకొనలేదు

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౬:—రిమాండు జైలునకు పంపబడిన శ్రీమతి కొమ్మూరి శేషమాంబ మున్నగువారి విచారణ నేటి సాయంకాలము ౪—౩౦ గంటలకు సికింద్రాబాదు కోర్టునందు పి జె. అండర్సన్ ఎమ్. బి. ఇ గారి యెదుట జరిగెను. పికెటర్ల పక్షమున శ్రీ బాజీకృష్ణారావు బి. ఏ. ఎల్ ఎల్. బి (శాసన సిద్ధాంత సంఘము) నెంబరు ౧౩ వ నిందితుని పక్షమున శ్రీ పట్వారీ ఎమ్.ఏ.బి ఎల్. గారును పనిచేయుచున్నారు.

శ్రీ బాజీ కృష్ణారావుగారు నిందితుల పక్షమున వాదించుచు ౧౮౮ సెక్షను క్రింద ఇదివరకటియుండిన కేసునందు నిందితులను వదలి తిరిగి వారిని అదే నేరముక్రింద చార్జి చేయుట భావ్యముగా నుండదని నొక న్యాయ వివేచన మిటనిమ్మని తెలిపిరి. శ్రీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వము పక్షమున నెవరొకరు దీనిపై వాదించ వచ్చును కాని ఇచట వాదించ వీలులేదనియు అట్లు వాదించుటకై మెజిస్ట్రేటు పక్షమున అధికారి పొందవలసియున్నదని తెలిపిరి.

కేసు విచారణ ౨౦ తేది నాటికి వాయిదా వేయబడెను. శ్రీమతి శేషమాంబగారు కోర్టునందు పోలీసువారు తమ్ము కొట్టిరనియు, చేయిని పట్టి లాగిరనియు తెలిపిరి.

గిరికొందరికి శిక్ష

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౫:—నిన్నటిదినము అరెస్టయిన ౧౩ గురు వలంటీరులలో ౭ వలంటీరులకు ౭ రోజుల కఠిన శిక్ష విధించబడెను. మిగిలిన వలంటీరుల విచారణ సోమవారము నాటికి వాయిదా వేయబడెను.

తల్లి లోపల—బిడ్డ వెలుపల

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౫—శ్రీమతి కొమ్మూరి శేషమాంబగారి ౫ నెలల వయస్సుగల కూతురు, శేషమాంబగారితో నిన్నటిరోజున రిమాండున కేగెను. దీనిపై జైలు సూపరింటెండెంటు గారు పిల్లను జైలునందుంచ వీలులేదని తెలిపిరి. ప్రస్తుతము చిన్నది శ్రీ బాజీ కృష్ణారావు గారి గృహమున నున్నది.

ప్రభాత భేరీలను మూదలించుట

హైద్రాబాదు ఏప్రెల్ ౧౬—నిన్నటిదినము రెసిడెన్సి బజారు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుగారు ఇచ్చట ప్రభాత భేరీ అందు నాయకత్వము వహించిన శ్రీ దామోదరదాసు, ఇతరులను పిలిచి, వారు నగర సంకీర్తనలందు ఏమి పాడుచున్నారో తెలిసికొని, తాను మంచివని భావించినవే పాడవలయుననియూ, ఇతరములు పాడరాదనియు తెలిపి దీనిపై దామోదరదాసు గారు మా ఇష్టమొచ్చిన పాటల పాడుదుమని తెలిపిరట

పికెటింగు జరుగుచున్నది

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౬:—సికింద్రాబాదునందు పికెటింగు శాంతియుతముగా జరుగుచున్నది ప్రజలందు ఉత్సాహము ఏమాత్రము తగ్గలేదట్లు కన్పట్టుచున్నది.

భోజనము పెట్టలేదు

సికింద్రాబాదు ఏప్రెల్ ౨౦:—శ్రీమతి శేషమాంబ మున్నగువారిని నేడు జైలునుండి ఉదయము ౧౧ గంటలకు కోర్టునకు తెచ్చిరి వీరందరికి నేడు ఉదయమున భోజనము పెట్టబడలేదని తెలియుచున్నది

కఠిన శిక్ష

సికింద్రాబాదు ఏప్రెల్ ౨౦—సాక్షులను లోని పికెటర్ల విచారణ నేడు పి జె. అండర్సన్ గారి యెదుట జరిగెను. ౩ సాక్షులుండిరి మరియు ౫ గురు పికెటర్లకు ౧౫ రోజుల కఠినశిక్ష విధింపబడెను మేజిస్ట్రేటు తీర్పు చెప్పు సమయమున ౫ తాము సాక్షుల క్రాసుపరీక్ష చేసెదమని తెలిపిరి కాని అది నిరాకరింపబడెను

మరల అరెస్టులు

సికింద్రాబాదు ఏప్రెల్ ౨౦—నిన్నటి దినము సాయంకాలము మరి ౧౦ మంది పికెటర్లను నిర్బంధించిరి వీరి కేసు విచారణ నేడు జరుగును

కోర్టు విచారణ

సికింద్రాబాదు ఏప్రెల్ ౨౦—నిన్నటి దినము అరెస్టు గావింపబడిన ౧౦ మంది వలంటీరుల కేసు విచారణ నేడు జరిగెను అందరును పర్సనల్ బాండుపై వదలబడిరి విచారణ ౨౩ తేది నాటికి వాయిదా వేయబడెను

శేషమాంబగారి విడుదల

సికింద్రాబాదు ఏప్రిల్ ౨౦:—శ్రీమతి కొమ్మూరి శేషమాంబ మున్నగువారి కేసు విచారణ నేడు పి జె. అండర్సన్ గారి యెదుట జరిగెను వీరి నందరను పర్సనల్ సెక్యూరిటీ పైన విడుదల చేయబడిరి విచారణ ౨౩ వ తేదినాటికి వాయిదా వేయబడెను.

లాఠీ ప్రయోగము

సికిందరాబాదు ఏప్రెల్ ౧౫:—నిన్నటి సాయంత్రము సికింద్రాబాదులో పికెటర్లు మొదలగు వారిపై లాఠీలు ప్రయోగింపబడెను. రాజ మహేంద్రవర నివాసులగు శ్రీయుత ఏ. ఎస్. గుప్తా గారి హస్తముల పైనను, వెన్నెముక పైనను బలమగు గాయములు తగిలెను సికిందరాబాదు కే. ఇ. ఎం హాస్పిటలు డాక్టరులగు శ్రీ వి అయ్యంగారు గుప్తాగారికి పట్టీలు గట్టి మెడికలు సర్టిఫికేటు నొసగిరి

(హైద్రాబాదు న్యూస్ సర్వీస్)

ఆంధ్రోన్నతి పాఠశాల

ఏప్రెల్ ౨౫ వ తేది నాటి రాత్రి ౯—౩౦ గంటల స్థాపింపబడనున్న ఆంధ్రోన్నతి పాఠశాల సహాయార్థము హైద్రాబాదు అమెచ్యూర్ డ్రామాటిక్ అసోసియేషనువారు సెంటుజార్జి ట్రెయినింగ్ స్కూలునందు "వసంతసేన" ను ప్రదర్శింతురు.

(ఎస్. ఎస్

ప్రభుత్వానుమతి లేక ఊరేగింపు తీయుట

ఆర్యసమాజ కార్యదర్శిగారిపై కేసుపెట్టుట

విచారణ ౨౭ వ తేదినాటికి వాయిదా వేయబడెను.

[హైద్రాబాదు న్యూసు సర్వీసు స్పెషల్]

హైద్రాబాదు ఏప్రెల్ ౨౦.—రెసిడెన్సి బజారు ఆర్యసమాజమువారు తమ వార్షికోత్సవ సందర్భమున నొక యూరేగింపును ప్రభుత్వానుమతి లేక తీసిరని రెసిడెన్సి పోలీసువారు ఆర్యసమాజ కార్యదర్శిపై కేసు పెట్టిరి దాని విచారణ నేడు సికింద్రాబాదునందు జరిగెను

సికింద్రాబాదు ఏప్రెల్ ౨౦ — ఆర్యసమాజమువారి కేసు విచారణ నేడు పి. జె అండర్సన్ గారి యెదుట జరిగెను మహమ్మదు అబ్దులు, రెసిడెన్సి పోలీసు ఇన్స్పెక్టరు ఆర్యసమాజము ప్రభుత్వానుమతి లేక ఊరేగింపు తీసికొని పోయి పలువురికి లాఠీలుండెనని యు తెలిపిరి

మేజిస్ట్రేటు — మీరు ఊరేగింపు తీసికొని పోవుట చూచితిరా? చందూలాల్ — లేదు

మేజ — వీరు అనుమతిని తీసికొనిరా?

ఇన్స్పెక్టర — లేదు

ప్రాసి,ఇన్స్పె.— వారటుల వెళ్ళిరి.

ఇన్స్పె. రెసిడెన్సినుండి సిటీలోనికి (మొగల్పుర లోనికి)

ప్రా. ఇ. తిరిగి ఎప్పుడు వచ్చిరి?

ఇన్స్పె. త్రూప్బజారునుండి దేవిదాసు బాగులోనికి వచ్చిరి

మేజ ఏమైనను నినాదములు చేసిరా?

చందూ బాజాలుండెనా?

ఇని లేవు

చందూ దప్పులు, లేక గోల చేయుచుండిరా?

ఇని లేదు.

చం ఏమైనను ఆయుధములు, మున్నగునవి యుండెనా?

ఇని, లేవు

చం ఆర్యసమాజ మందిరమునుండి పుత్లీబావిదనక నరుగా పోయిరి కదా ఇంకెవ్వరును పోలేదుగదా?

ఇ ౯. అప్పుడు ఆర్యసమాజమందిరమునుండి పుత్లీబావి నుండా మొగల్పుర సరసాదులోనికి వెళ్ళిరి.

చం:—ఆర్యసమాజ మందిరమునుండి సిటీలోనికి పోవుటకు ఇదియే సరియైన మార్గము కదా?

ఇని—సిటీలోని వెడలుటకు ఇదియే సరియైన మార్గము

చందు:— తిరిగియుద్ద దోడ్డు కర్రలు [లాఠి] యుండి యుండెనా.

ఇని అప్పుడు కొంచెము సన్నవిగా నుండెను!

చం —వారలు ఏదైనను కేవిన పైన వస్త్రములను (డ్రెసు) ధరించియుండిరా?

ఇని,—వారు ఖద్దరు గుడ్డలను ధరించి యుండిరి.

మేజ —వారికి లాఠి బ్యాడ్జి యుండెను!

ఇని,—ఏవో పట్టాలు తగిలించుకొని యుండిరి

మేజ — ఆర్యసమాజము నుండి పుత్లీబావి యెంతదూరమున్నది,

ఇని—ఆర్యసమాజమందిరమునుండి పుత్లీబావుడి అరమైలుండును. త్రూప్బజారు నుండి దేవిదాసు బాగు ఫర్లాంగు లుండును

మరి యొక విషయమేమన రెసిడెన్సి బజారు సూపరింటెండెంటు గారు వీరిని ప్రభుత్వానుమతి బడసినగాని ఊరేగింపు తీయవీలులేదని మందలించిరి అట్లుమున్నంగీకరించి వను వారు ఊరేగింపును తీసిరి

దీనిపైన ఆర్యసమాజ కార్యదర్శియగు శ్రీ చందూలాల్ గారు తామ ప్రతి సంవత్సరము ఈ తేదీలందు ఆర్యసమాజ వార్షికోత్సవములు జరుపుచుండిరనియు ఊరేగుట జరుపుట క్రొత్త దికాదనియు అది ఊరేగింపు కాక ప్రజలకు, ఆర్యసమాజ వార్షికోత్సవము ఫలానా తేదీలందు గలదని తెలుపుటకు పలువురు వలంటీరులు ప్రజలకు తెలుపు నుద్దేశముతో వెడలుదురనియు వీరివెంబడి గుఱ్ఱములు ఏనుగులు మున్నగునవి ఏవియు లేకయుండెననియు తెలిపిరి.

మేజ్.—మీకు మ్యునిసిపాలిటీవారి సాక్ష్యము కలదా?

చందూ.—నేను సంగతి తెలుపుచున్నాను కాని సాక్షులు లేరు.

ఇట్టి సమయమున శ్రీ బాజి కృష్ణారావు బి, ఏ. ఎల్. ఎల్. బి. గారు లేచి చందూలాల్ గారికి ఆర్యసమాజము పక్షమున నొక వకీలును పెట్టుమని తెలిపిరి.

కేసు విచారణ ఏప్రెల్ ౨౭ వ తేదినాటికి వాయిదా వేయబడెను.

గోలకొండపత్రిక
ప్రజోత్పత్తి నామ సంవత్సర వైశాఖ శు॥ ౪
బుధవారము

హైదరాబాదు డంకా

మొన్న శుక్రవారము నవాబు సర్ హైదరీ గారు ఒక విందులో నిట్లు సెలవిచ్చినారు.

౧. "నిజము రాష్ట్రము అభివృద్ధి పొందిన దేశమనియు హైదరాబాదు నగరము అత్యుత్తమ దేశీయ విజ్ఞానము యొక్క కేంద్రమనియు నింగ్లీషువారి మనసుల కెక్కునట్లు మేము ఇంగ్లాండులో ప్రచారము చేసితిమి"

౨. "మేము ఇంగ్లాండులో ఉస్మానియా విశ్వవిద్యాలయము గొప్పది కావలెనని కోరితిమి"

౩. "మేము ఇంగ్లాండుకు పోక పూర్వము ఇంగ్లీషువారు నాన హైదరాబాదు రాష్ట్రము గుంటలో ౧౦౦ ఏండ్లు వెనుకబడినదిగా నున్నదని యెంచుచుండిరి. మేము పోయి నేడు హైదరాబాదు యొక్క డంకా బజాయించితిమి.

౪. హైదరాబాదు వారి భారత రాష్ట్రములో మందు గొప్ప నాగరిక ప్రాంతములో నిశ్చయముగా పల్లెలోనిగల సంస్థానము నర్పతికే పెత్తనము హిందూస్థానమునకు గాను హైదరాబాదు ఉర్దూ విజ్ఞానమునకు ముఖ్య కేంద్ర స్థానమై పోయినది.

౫. "మీలో కొందరైన మీలోమీరు వ్యాఖ్యానములు చేసినను మన హైదరాబాదు తెనుగు విజ్ఞానమునకు మరాటీ విజ్ఞానమునకు గూడ కేంద్ర స్థానముగుటను జూడ వచ్చును అప్పుడే అవి యుదిగుచున్నవి. అంతేకాదు. ఇంగ్లీషు విజ్ఞానమునకు కూడ కాగలదు"

ఇది నవాబ్ సర్ హైదర్ నవాజ్ జంగు బహాదుర్ గారి యుపన్యాసము లోని ముఖ్యభాగములు ఈ భాగములను వింతగా నుదహరించుట యే యున నవాబుగారి నోట వెలువడు వాక్యములు కేవలమీ రాష్ట్రమందే కాక హిందూస్థానపు నాలుగు మూలలందే కాక ఇంగ్లాండు దేశము వరకు వ్యాపించు నట్టివి. నవాబుగారు కేవల వక్తృత్వులుకారు. వారు కేవల కార్యశూరులు. అనిపించ జేసి తీరు వారు. ఈ కారణముచేత వారి వాక్యములను మనము బాగుగా గమనించ వలయును అంతేయు కాదు వారు పైజూపిన యూదర్శములు నెరవేరుటకై ప్రతి "హైదరాబాదీ" కూడ వారికి తోడ్పడవలయును. తోడ్పడుట యెట్లన పై యూదర్శముల కాటంకములు కలుగని జేసికలవో అవి నవాబుగారి దృష్టికి తెచ్చుట యొకటి. ఆయూదర్శములను నెరవేర్చుటకై ప్రభుత్వము వారును ప్రజలను చేయవలసిన విధులను జూపుట రెండు. ఈ రెండు మార్గములను దృష్టియందుంచుకొని మనము నవాబు గారిపై వాక్యములను విమర్శించెదము.

నవాబు గారి మొదటి వాక్యము నిజాము రాష్ట్రమభివృద్ధి చెందిన దేశమనుట ఈ విషయములో చాల వరకు మేము నవాబుగారి వాక్యములతో నేకీభవింతుము కాని "అభివృద్ధి" యను పదమును బాగుగా వర్ణము చేయవలసినది. అభివృద్ధి రెండువిధములుగా నుండును మునుపున్న దానికన్న మేలుగానుండుట ఇతర దేశములతో బాటిగా నభివృద్ధి నొందుట నవాబు గారిది మొదటి అభిప్రాయమైన మా కేయాక్షేపణమును నుండదు రెండవదియైన(We beg to differ) మేమే కీభవించమని మనవి. ఈ విషయమును ముందు చర్చింతము.

ఇక రెండవ అంశము ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క ఔన్నత్యమును గుర్తించి.

ఉస్మానియా విశ్వ విద్యాలయము నిజముగా గొప్పపని చేసినది. కాని యిది ఉర్దూ మాతృభాష కలవారికే హెచ్చుగా నుపకరించుచున్నది ఉర్దూ భాష మాట్లాడువారు ౧౨ లక్షలే అనగా రాష్ట్రములో ప్రతి శతి నూటికి ౧౦ గురికే పనికి వచ్చునది మిగత ౯౦ గురికంతగా పనికిరాదు. ఇట్టియెడ ప్రభుత్వముగారు అందరు చేసిన ౧౦ లెక్కన ..... కూడ పని వచ్చునట్లు చేయవలెనని గత సంవత్సరము మిర్జా బేగ్ నొక్కి నవ్వాబు సెలవిచ్చిరి. కాని యింతవరకే ప్రయత్నములను జరుగలేదు కావున మిగత ౯౦ గురికి పనికిరానంత వరకు దీని ఢంకా నెంత మ్రోగించినను తుప్పు తుప్పు మనునే కాని రాష్ట్రీయులలో మేలు కొలుపును గలిగింప నేరదు

ఇక మూడవ యంశము. నిన్నటి వరకు ఇంగ్లాండువారు మనలను ౫౦-౬౦ ఏండ్ల క్రిందటి ప్రాత కాలము వారిగా భావించిన సంగతి. ఇది చాలవరకు నిజమైన దేమోయని మాకు భయముకలుగుచున్నది. పలుచన బ్రిటిషు ఇండియాలో నూరేండ్ల క్రిందటనే మునిసిపాలిటీలు లేవు. ప్రజాప్రాతినిధ్య శాసనసభలులేవు. స్థానిక స్వపరిపాలనము లేవు ప్రాథమిక హక్కులులేవు. ఇప్పుడివన్నియు నచ్చటకలవు. మనకును నివన్నియు గుండిన మనలనెవ్వరైన ౧౦౦ ఏండ్ల క్రిందటి వారమని అనిన మనకు కోపమురాగలదు. అవి లేకుండినగో వగిరుచుకొని నవారుమనల ప్రాతకాలపు వారని యెంచుకుటమానరు. అయితే పైవన్నియు మనలో నున్నవా లేవా విచారింతము.

మనరాష్ట్రములో మునిసిపాలిటీ ఆక్టులేదు. ప్రధాన నగరమందే మునిసిపాలిటీలో ప్రజాప్రతినిధులులేరు. జిల్లాలలో లోకల్‌బోర్డులలో ప్రజాప్రతినిధులులేరు. శాసనసభయునునదొకటిమనకుకలదు. అందు వకీళ్ల పక్షమున నిద్దరు జాగీర్దారుల పక్షమున నొకరు వర్తకుల పక్షమున నొకరు కలరు. తక్కిన వారందరు ప్రభుత్వ సభ్యులే. ఇట్టి శాసన సభలో ప్రశ్నాపూర్వక సమాధానపు హక్కులు (Right of in terpellaiton)లేవు శాసన సభకు కార్య నిర్వాహక వర్గముతో బడినదికాదు. ..... పరిస్థితులే బ్రిటిషు ఇండియాలో నూరేండ్ల ..... టట నుండెను. బ్రిటిషు ఇండియాలో క్రీ. శ. ౧౮౬౧ వ సం॥ లో ఇండియా ఆక్టు కావింపబడెను అప్పటి శాసన సభలో ప్రజా ప్రాతినిధ్యము లేకుండెను ఇది యించుమించు ౧౦౦ ఏండ్ల మాట ౧౮౯౨ సం॥ లో పైన్రాయి సభలో సగము సంతతున

గవర్నమెంటు సభలలో మూడవవంతును అధికారేతర సభ్యు లుండవలెనని శాసించిరి ఇది ౭౦ ఏండ్ల మాట అంతమాత్రమైన ..... శాసన సభకు హక్కు లేదు. ౧౮౯౨ వ సం॥ లో బ్రిటిషు ఇండియా శాసనసభలలో నీప్రకారము ప్రాతినిధ్యము ండెను.

శాసనసభ.	అధికారి సభ్యులు	అనధికారి సభ్యులు
ఇండియా	౬౬	౩౭
మద్రాసు	౨౦	౨౬
బొంబాయి	౧౫	౨౫
బెంగాల్	౧౫	౩౭

అనగా పైసాయి సభలలోమాత్రము ప్రజా ప్రతినిధులకన్న ౪ అధికారి సభ్యులు హెచ్చనియు మద్రాసు, బొంబాయి, బెంగాలులో ప్రజా ప్రతినిధులే హెచ్చనియు విశదమగును.

ఇది ౨౭ ఏండ్ల క్రిందటి కథ. ౧౯౧౯ వ సం॥ లో బ్రిటిషుఇండియా శాసనసభా పరిస్థితు లిట్లుండెను

శాసనసభ	అధికారి సభ్యులు	అనధికారి సభ్యులు
ఇండియా	౪౦	౧౦౦
మద్రాసు	నూటికి .	నూటికి ౭౦

ఇది ౧౫ సంవత్సరముల నాటికథ. ఇట్లు సరిపోల్చిచూచిన "ముకశానాంతుకా కథా" యన్నట్లున్నది మన గతి.

ఇంతేకాదు మన రాష్ట్రములో ప్రాథమిక హక్కు లన్నియు లేవనవచ్చును. [Fundamental rights] ప్రాథమిక హక్కు లనగా (౧) ఆత్మస్వాతంత్ర్యము (౨) ద్రవ్య స్వాతంత్ర్యము. (౩) భావ స్వాతంత్ర్యము, (౪) పత్రికా స్వాతంత్ర్యము (౫) వాక్స్వాతంత్ర్యము. (౬) ప్రభుత్వసభ యొక్క నిరంకుశ రాహిత్యము [౭] సర్వ సమత్వము. ఇందు మన రాష్ట్రములో ౩, ౪, ౫, ౬, అంశములు లోపముగా నున్నవి(సభలపై ప్రయోగింపబడిన గస్తీ నిషాన్ ౫౩ డెమాక్లిస్ ఖడ్గము Sword of Damocles) యుండి మన జనుల తలపై వ్రేలాడుచున్నది. నూటికి ౯౭ వంతున మూర్ఖులతో గూడిన యీ రాష్ట్రములో నదవనరమేలేదు. నదవనాగరిక దేశము లన్నిటిలో విద్య హెచ్చుగానున్నది. కాని మనరాష్ట్రములో హెచ్చుగా నుండుటకు తోడు ౫౩ గస్తీ నిషాన్ విద్యాశాఖవారి గస్తీ ఖాసగీపాఠశాలల కాటంకము కలిగించినది.

ఇక కడపటి నవాబుగారియుపన్యాసములోని ౪వ, ౫వ అంశముల చర్చింతము. హైదరాబాదు ఉర్దూ విజ్ఞాన కేంద్రస్థానమైన మాట నిజము. మాకు చాల సంతోషమైనది. అంతకన్న విశేషముగు సంతోషమును నిచ్చునది తెనుగు, మరాటీ, ఇంగ్లీషు విజ్ఞానములకు కూడ మనరాష్ట్రము కేంద్రస్థానమగుట. ఇంగ్లీషు సామ్రాజ్య భాషయైనను ఉర్దూవలె నిచ్చట దానికి ప్రాపులేకపోవుట. యాశ్చర్యముకాదా! ౧౦ సంవత్సరములందు ఇంగ్లీషు మన రాష్ట్రములో ముఖ్యస్థానమలంకరించి యుండెను. దాని ప్రభావాదులేమో యింతకాలదికాలము వసే ఉర్దూ దానిస్థానమాక్రమించుకొనెను. ముకరంయాకు ఇంగ్లీషునకు స్థలము దొరకవచ్చునని నవాబుగారు సెలవిచ్చినారు. మా యభిప్రాయము ఇంగ్లీషుకు ముఖ్యస్థానము. వలెనను ..... ఇంగ్లీషు ప్రపంచభాషయై యున్నది. కావున

వ యిదియే. హైందవుల సనాతనభాష యిదియే. కావున ఇంగ్లీషే మన దేశమందు బహుకాలము వరకు ప్రధాన భాషగానుండదగినది. మన దేశములో కాకినాడనుండి కరాచీ వరకు కాంచనగంగనుండి కన్యాకుమారి వరకును హైందవుల భావములలో నేకీభావము కలిగించినదింగ్లీషు భాషయే. ఒక ఆంధ్రమహారాష్ట్రభాషలయవస్థ; ఇవే నిజముగా రాష్ట్రము దలి ప్రధాన భాషలు. ఇవికాకయింక ముఖ్యభాషకలదు అది కర్నాటకము. కర్నాటకమును ౧౫ లక్షల జనులు మాట్లాడుదురు. ఉర్దును ౩ లక్షలే మాట్లాడుదురు. ౧౩ లక్షల జనుల భాషకే ముఖ్యస్థానము వచ్చినప్పుడు ౧౫ లక్షల జనుల భాషకు ముఖ్యస్థానమేల దొరకకూడదు? ఇది తర్కయుక్తముగానే యున్నది. అయినను నవాబుగారేలనో అందరిని తుదకు "నాందానీల"ను కూడ జేర్చుకొని యీ కర్నాటకమును మరచిపోయినారు. ఇక ముందెప్పుడైన యవకాశము కలిగిన కర్నాటక సోదరులపై కూడ కొంత కటాక్షముంచెదరని మనవిచేయుచున్నాము.

సర్ హైదరీగారి వాక్యములు అమృతవర్షములు. ఆంధ్రమహారాష్ట్రభాషలు కూడ ఇచ్చట బాగుగా వృద్ధికి వచ్చునని వినినంతనే పైకి పోవుచుండిన మా ప్రాణములు మరల స్వస్థానమునకు వచ్చినట్లున్నది. మొన్ననే మాయాంధ్రజనకేంద్ర సంఘమునుండి ఆంధ్ర బాలికలను ఉస్మానియా పరీక్షలలో ఆంధ్రమందే పరీక్షింప బడుటకు సెలవు కోరగా నిరాకరింపబడెను. ఉస్మానియా విశ్వవిద్యాలయము దేశభాషలందు నేర్పుస్థానమని ప్రతీతి. అదియట్లుండ మేమడుగునది బాలికలకు మాత్రమే! బాలికలు వేరు భాషలు నేర్చుకొనుటకవకాశములేనివారు. ఆడ రష్ట్రకారణమున వారికి బాల్యమందే వివాహములు జరుగును. అట్టిచో వారి విషయమున ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు నిరాదరణ చూపిరి. కాని ౬౦౦ మైళ్ల దూరముననున్న కర్వే గారి మహిళా విశ్వవిద్యాలయము వారు మనరాష్ట్రపు ఆంధ్రబాలికలను ఆంధ్రమందే పరీక్షించి డిగ్రీలిచ్చుట కొప్పుకొనిరి. బయటివారు చేసిన ఇంతమాత్రము మన యింటివారు చేయకుండిన ౧౦ సంవత్సరముల కాలములో ఈరాష్ట్రము ఆంధ్ర మహారాష్ట్ర విజ్ఞాన కేంద్రస్థానమెట్లగునో దుర్యూహ్యము. మన రాష్ట్రములో ౨వ తరగతినుండియే ఉర్దూ భాషాభ్యాసము జరుగును. అట్టిచో రెండు తరగతులలో చదివిన తెనుగు మహారాష్ట్రములు ఎంత వృద్ధికి వచ్చును. మన విశ్వవిద్యాలయ తర్జుమా శాఖవారు గ్రంథమునకు ౧౫౦ వేల చొప్పున తర్జుమాలు ఉర్దు భాషలో చేయించుచున్నారు. కాని యితర ముఖ్యభాషలు బ్రతికినవా చచ్చినవా యని విచారించుటయే లేదు. ఉర్దుకొరకు కొన్ని లక్షలు యిచ్చిన ఆంధ్రమునకు అందులో దశవంతు మాత్రమే మాకు ఇచ్చిన మేము తర్జుమాలు చేయుదుము. స్వతంత్ర గ్రంథములే వ్రాయించెదము. సుమారు ౩౦ లక్షలు ఖర్చుచేసి ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు ౦ గ్రంథము లచ్చువేసినను మా విజ్ఞాన చంద్రికా మండలివారు ౩౦ వేలకు పైగ ఖర్చుపెట్టక చేసిన కృషిలో సగము కాదు. పదవభాగముకూడ ఉస్మానియా తర్జుమా శాఖ చేయలేదనవచ్చును. దాని పేరే తర్జుమాశాఖ [Translation-bureau] ఇక స్వతంత్ర గ్రంథము లెక్కడివి. తర్జుమా గ్రంథములచేతనే ఉర్దూ విజ్ఞానము కేంద్రీకృతమైన స్వతంత్ర గ్రంథములే వ్రాసిన యింకెట్లుండునో యూహించుడు. మన నవాబుగారి యాదర్శములు కార్యరూపము దాల్చుటలో నుండు నాటంకములను మేము మాకు దోచినవి చూపించినాము. మా విమర్శన [Destructive] చెఱుపుతో కూడినది కాదు. మేము చేయవలసిన సంస్కారములను కూడ సూచించినాము. నవాబుగారు గోల్కొండ సభనుండి వచ్చినవెంటనె గొప్ప సందేశము నిత్తురని నోరు తెఱచికొని యుంటిమి. కాని యిటీవల రాజకీయ శాఖ నుండి వెలువడిన పత్రమునుండి మా యాశలన్నియు నిరాశలయ్యెను. అయినను నిప్పుడు నవాబుగారు ఇచ్చిన యుపన్యాసము వలన మా ఆశాంకురమునకు నూతన దోహదము కలిగెను. ఎండిపోయిన చెట్టునుగూడ పద్మినీ జాతి స్త్రీ తన్నినంతనే జలజల పూలుపూచి రాలునని కవులు వర్ణింతురు. మా హైదరీగారు కూడ పద్మినీ స్త్రీ వలెనే దేశ వృక్షమునకు సద్యోదోహదము చేసి కవుల మాటలను సార్థకపఱుతురు గాక యని ప్రార్థించుచున్నాము.

అల్ ఖురాన్.

మహమ్మద్ మార్మడ్యూక్ పిక్థాల్ గారు గొప్ప ఆంగ్ల పండితులు. వారింగ్లీషువారు మొదలు క్రైస్తవులైనను తర్వాత ఇస్లాము మతస్వీకారమొనర్చిరి. వారు సర్వమత సమానములో ప్రఖ్యాతులు. చాల ఉత్తమ స్వభావులు. వారికి అరబీ భాష వచ్చునని మేమెన్నడును నెఱుగము. అయినను నేమాయె వారిని రెండు సంవత్సరముల క్రిందట యూరోపులో తిరిగి ఖురాను తర్జుమా చేయుటకు ప్రభుత్వమువారంపిరి. వారికి జీతము యథాస్థితిగా నిచ్చి వారి ఖర్చులు భరించి పంపిరి. అనగా జీతము సుమారు ౩౦౦౦౦ ఖర్చులు ౧౦ వేలైన నుండును. మొత్తము ౪౦౦౦౦. ఇట్లు ఖర్చుచేసి వారిచే ఖురాను పవిత్ర గ్రంథమును తర్జుమా చేయించినారు. ఈ ఖురాను పవిత్ర గ్రంథమును ఇంగ్లీషులో అచ్చువేయుటకు ౧౦ వేలైన పట్టియుండును. కావున మొత్తము ౫౦౦౦౦ ఖర్చైనదనవచ్చును.

ఇట్లు ౫౦ వేలు వ్యయము చేసి ప్రభుత్వమువారీ పవిత్ర గ్రంథమును తయారు చేసినందులకు మేము వారి నభినందించుచున్నాము. అయితే యీ తర్జుమా పని పిక్థాలుగారు హైదరాబాదులో కూర్చుండియే చేసియుండవచ్చును. కాని యింగ్లాండుపోవుట, జర్మనీలో పోయి తర్జుమాచేయుట యనునేదో మాకర్థము కాలేదు, ఒకవేళ వీరిని అరేబియా తుర్కీలకు పంపియుండిన మాకు వాటిలోని సమాజస్వరూపము కనబడియుండెడిది. కావున నిక ముందైనను వారిని గానీ యింకొకరిని గానీ పై దేశములకు పంపి వేదముల తర్జుమా చేయించిన నింకను శోభాయమానముగా నుండును. ఈ సందర్భమున మేము ప్రభుత్వమువారిని ప్రశంసించుచు ఖురాను విషయములలో పరిశ్రమించిన రీతినే నాలుగు వేదములు కూడ ఇంగ్లీషులో తర్జుమా చేయించుట బాగని సూచించుచున్నాము. మొన్ననే ఒక మాల్వీగారు ఉపన్యసించుచు "హిందువులకు నాలుగు వేదములు పూర్తిగాలేవు. వానికి ౧½ వేదమే అదియు జర్మనీలోనే దొరికినది" అని సెలవిచ్చినారు. అదే నిజమైనచో మిగత రెండున్నర వేదములను జర్మనీలోని రెండు పెద్ద పట్టణములనే మూలమూలందు వెదకించి సంపాదించి తర్జుమా చేయించవలయును. కావున నొక సంస్కృత వేత్తయగు నింగ్లీషు విద్యావంతుని మొదలు జర్మనీకి పంపి తర్వాత రష్యాకును అటుతర్వాత ధృవ మండలమునకు వీలుండిన పంపుట మేలు. ఏలన కొందఱి మతమున ప్రాచీనార్యులు రష్యాలో నివసించిరని తెలియుచున్నది. తిలకుగారి మతమున ఉత్తర ధృవ ప్రాంతములందే మొదలార్యులుండిరి. కావున నీదేశములకు మన భావి పరిశోధకుని పంపవలెను.

ఇంకొక సూచన. మన రాష్ట్రములో పార్సీ వారు చాలమంది కలరు. వారిమతము పూర్వము ఈరానులో వ్యాపించినది. వారి అవేస్తా గ్రంథమును అర్థము చేసికొనుట యొక అవస్థ. కావున మరొక పండితుని ఈరానుకు పంపవలెను. ఇంకొక సూచన క్రైస్తవ, సిక్కు, యహూదీ, జైన, బౌద్ధ, మతములవారు కూడ కొంతకొంత మన రాష్ట్రములో కలరు. వారికిని కొంత సదుపాయములు చేయవలయును.

మన ప్రభుత్వమువారి దృష్టిలో నన్ని మతములును నొక్కటే. అట్లుకాదని మాకెవ్వరును నెన్నడును చెప్పలేదు. కావున మా సూచనను తప్పక ప్రభుత్వమువా రంగీకరింపగలరు. ఒక పవిత్ర ఖురానును ఇంగ్లీషులో పరివర్తనము చేయుటకు ౫౦ వేలు మా అంచనా ప్రకారము పట్టినవి. కావున నీ లెక్క నాలుగు వేదములకు ౨ లక్షలైన చాలును. తక్కిన మతములకు కూడ ౫ లక్షలు చాలును. మొత్తముపై ౭ లక్షలు సర్కారు వారు వ్యయము చేయజాలరా? చేయగలరు? చేసి మెప్పు బడయగలరు. మెప్పు బడసి తమ డంకా మ్రోయించుకొనవచ్చును.

స్థానిక వార్తలు

పరిశోధన

హైద్రాబాదు ఏప్రెల్ ౨౧. నిజాంరాష్ట్ర ఆంధ్ర పరిశోధక సంఘము పక్షమున శ్రీయుత శేషాద్రిరమణకవులలో నొకరగు రమణాచార్యులవారు నైజామునందు శాసనముల సేకరించ రానున్నారు. ఇచట ఒక మాసము పని చేయుదురు.

జీవరక్ష ప్రచారము పోలీసువా రడ్డగించుట

హైద్రాబాదు ఏప్రెల్ ౨౧. ఏప్రెల్ ౧౯వ తేదీనాడు రాత్రి ౭ గంటలవేళ కాచీగూడెమునందు జీవరక్షా ప్రచారము వలివారు యక్షిణీయంత్రము ద్వారా ఉపన్యాసము గావించుచుండ పోలీసువా రడ్డగించిరి. శ్రీ సత్యనారాయణరెడ్డిగారు పోలీసు కమిష్నరులకు తెలుపగా ఇట్టి ఉపన్యాసములందు రాజకీయ విషయములున్నచో నాపవచ్చుననియు మత అన్య సమాజముల పైన నాపవచ్చుననియు తెలిపిరట. ప్రస్తుతము ఉపన్యాసములు ౧౦ రోజులవరకు జరుగును.

అగ్నిప్రమాదము

సికింద్రాబాదు ఏప్రెల్ ౧౯.— నిన్నరాత్రి ౧౧ గంటలకు సికింద్రాబాదు యొద్దనున్న పికెట్ గిరిజాంము గొప్ప అగ్నిప్రమాదము జరిగెను. సుమారు ౫ వేల రూపాయిల సరకు కాలిపోయినదని తెలియుచున్నది. మోటారు బండి రెండిండ్లుకూడ కాలెను. అందుచే కలిసి ౮ వేల నష్టము వాటిల్లెనని అంచనా వేయబడెను. ఇది కొటీలు ఆర్మి కంట్రాక్టరు గారిదని తెలియవచ్చెను

(ఎచ్. ఎస్. ఎస్.)

రాకపోకలు

శ్రీ.. భూమ్యాధ్యాపకులు కొర్యదప్పలకు వచ్చేరు. ఆగాయ్యాజు బహదూరుగారు గతమంగళవారమునాడు తీర్థయాత్రకు బొంబాయి వెళ్లిరి.

సారాజప్తీలు పెట్టినందులకై శిక్ష

ఒక సారాయిబట్టీ పెట్టుకొనబడి సిద్దిపేట తాలూకా న్యాయస్థానములో అభియోగ మొకర్పబడి యుండెను. దాని తీర్పు ౧౫ ఆర్డిబెహెస్తువాడు వినిపించబడెను. నిందితునకు నర్సింగు వెంకయ్య ఫుల్గాను నివాసుడు న్యాయస్థానము వారు రు ౧౦౦ జుర్మానాము జుర్మానా చెల్లింపకున్న ఒక నెల పదిహేను రోజులశిక్షయును విధించిరి.

మున్నూరువంశ పూర్వ చరిత్ర

(శ్రీయుత టి. అగయ్యగారు)

వీరు మున్నూరుకాపులనియు లేక మున్నూరుకాపులనియు పిలువబడవచ్చును వీరు ప్రథమమున ద్రవిడదేశ నివాసులు గావున వీరికాదేశమున వెల్లాళవారనియు, వెల్లాలవారనియు నామము గలదు

వెల్లం(Yellam మున్నరు- Water)ఆణ్మారు An mai జలార్గళశాస్త్రప్రకారము జలముండు స్థలమును పరీక్షించి వాపీకూపతటాకంబుల నిర్మింప జేయుట Management Meaning Cultivationtillage) చే మున్నరుకాపులను నామము సార్థకమగుచున్నది ఇదియే ద్రవిడమున వెల్లాళవారనునామమైయున్నది

వ్యవసాయమునకై ప్రధమమున జలమే అత్యవసరమై యుండుటచే యట్టి జలమును భూమియందలి జలనాడుల యందుండి నెరింగి జలార్గళ శాస్త్రము ప్రకారము కాపుల కెల్లరలకు జలవసతుల నేర్పరచుటయందు మున్నరు కాపుల ప్రధములని వచించెదరు.

రెవెండ్ గార్ ధర్ స్టన్ గారు హెవ్ ఎస్టులర్ గారు కూడ తమ గ్రంథములయందు వీరు ప్రథమ కాపులని వ్రాసియున్నారు,

వీరిలోనుండి కొన్ని కుటుంబములవారు తోడుపురం తాలూకయందు నివసించియుండునప్పుడు మహారాష్ట్రపు దొరతనము వారు సతాలూకయందు మున్నరుకాపులెన్ని కుటుంబములవారు గలరని లెక్కించి (౩౦౦) మున్నూరు కుటుంబములవారు గలరని నిర్ణయించిరి నాటినుండి వీరు మున్నరు కాపులని పిలువబడుటకు గాక మున్నూరువారనియు జాడి రాష్ట్రాల వారికి తెలియును (మున్నూటిల్ కర్) యనియు పిలువబడిరి.

Casts and Tribes (S) 1 page 167 the Lat -ter are designated Munntilkar or the (300) three hundred, in reference to the number of families which orginally settled in the Taluk)

వీరు సేనానాయకులై తమ పాలెగాండ్రనగొని నివసించిన స్థలమునకు మున్నరు పాళెమనియు మున్నూరు కటుంబములవారుగా లెక్కింపబడిన యనంతరము నివసించిన ప్రదేశమునకు మున్నూరు పాళెమనియు నామము నేర్పడెను. థోర్స్టన్ గైడ్ SeeXIII Munnir Pallam

టిన్నవెల్లిజిల్లా (Tinne velly District) నందు గలదు మున్నూరు దక్షిణ ఆర్కాటు MunnurSouth Arcot నందుగలదు వీరు ప్రథమమున దక్షిణదేశనివాసులగుటచే వీరి చరిత్రాంశములెల్ల యాభూభాగమందలి చరిత్రయందే గలవు

మున్నరుకులజుడగు అంభి లేక అముల్తాన్ మొదలియార్ యను వీరుడు విజయనగరమందు శ్రీకృష్ణదేవరాయలవద్ద ముఖ్య ప్రధానిగా నుండెను

Krishna Raya, whose capital was the city of Vijayanagaram or city of victory, a person of the Munner Kapu (vellala) caste, named Umbhi or Amultan Mudaliyar was appointed Sarwadhi Kari or Prime Minister (Page 364)

వీరు చంద్రసూర్యవంశపు క్షత్రియులేగాని శూద్రులు కారు

వీరు త్రేతాయుగంబున శ్రీరామచంద్ర పరబ్రహ్మమూర్తి పట్టాభిషేక సమయమున చక్రవర్తికి కిరీటము బెట్టవలసిన వీరేయని వశిష్ఠునితో ఈర్ష్యపొందిన స్వామివారికి పెట్టిరని కంబని రామాయణమునగలదు

In Kamban's Ramayana, written 1000 and odd years ago, it is said that the Priest Vasista handed the crown to a Munnir Kapu (Vellala) who placed it upon Great Rama's head, (Page 367)

వీరు ప్రథముయుగమున మున్నరుకు గంగకులవ ఆదిశేష ద్వాపరయుగంబున మున్నరకు శంతనచక్రవర్తికి గంగకుల భీష్మపితామహుడు బుట్టి దండకారణ్య నిమునకు అచంద్రార్కముగ కీర్తిం దెచ్చెను వీరి వంశమునకు త్రిలోకపావనియగు గంగామహాదేవి తల్లియగుటచే వివాహకము యందు ప్రథమమున పూజించెదరు,

The Murnutilkar (Vellala) were also called the Ganga Kula or the Ganga vamsa, because they derived their descent from the great and Powerful tribe named Ganga vide (Page 368)

Puja to Ganga or the Water Coddess, fill the pots with water and returned to the wedding canopy

భూమిని పరిశీలించి జలనాడుల గనగొని మున్నరు జలమును తమ వంశజులగు కాపులకెల్లరలకు వ్యవసాయానుకూలముగ నొసగుటకై కార్యమును నిర్వహించుటయే ప్రథమప్రవృత్తిగ వున

Skill in controlling floods and in Storing water for agricultural purposes (page (368) ఆ. Mr Thurston C I E గారుగూడవ్రాసియున్నారు

ప్రథమ యుగంబున స్నానపానజలక్రీడాది సర్వసౌకర్యంబు గలుగజేయునదిగను యుండెకొరంబులందున్న కృష్ణ గంగంబులతో గూడి వికసింపంబడిన కమలంబులచే నలంకరింపబడినదిగను సంపూర్ణోదకంబు గలిగి నానావిధజలక్రీడాది సర్వసౌఖ్యంబులు గలుగజేయునవి బావులనిర్మించినవారై దేవేంద్రపదవుని పిలువబడుచుండెను

నాడు ఇట్టిభావులను నిర్మించినవారు వీరకుటుంబములగా యుండిన వారి నొక్కొక్క కార్యమును నిర్వహించుటచే నొక్కొక్క పేళ్ళనామములను పొందిరి అవి యెట్లనగా

(౧) జలార్గళశాస్త్రప్రకారము మున్నరగు జలముల సులభముగా మిక్కిలి సమీపమున లభించు స్థలమును పరీక్షించు శక్తిగలవారు మున్నరు కాపులనియు.

(౨) యాభూభాగమును ఖడ్గములు గడ్డపారలతో మన్నును పెల్లగించి గడ్డలి యనుపారలతో మన్నును తీసివేయు సహాయులైనవారు గుదపకాపులనియు లేక గుడాటి కాపులనియు.

(౩) పిమ్మటనీ మన్నును గోనె సంచులయందునింపి పైకందజేసినవారు గోనెకాపులనియు

(౪) తదుపరి మోటపైనుండి జలయంత్రము ద్వారా జలాకర్షణచేసినవారు మోటపాటి - మోటాటికాపులనియు

[౫] తాటిఈతచెట్లనుండి కమ్మలను గోయించి వానిచే భావుల సమీపమున శిబిరములను వేయించి తదుపరి మాచెల్లి కమ్మలను నిర్మితముగ గోయకుండ కాపాడెడువారు కమ్మకాపులనియు.

(౬) యాభావుల సమీపమునసే ఉదయము మొదలు సాయంకాలమువరకు కృషివిషయ పరిశ్రమచేసి వారువచ్చి క్రీడించులాగున గొప్ప కృత్రిమారామములు గల్గి సంపెంగ పువ్వులు, జాజి విరజాజి సంపెంగ మల్లె మొల్ల, పారిజాత చేమంతి మొదలగునవియేగాక సద్యోఫలసమృద్ధంబులై చిగురించిన చెట్లతో నిర్మించిన పచ్చని మందిరములు వాటి ద్వారంబులయందు తోరణములవలె ప్రేలాడులతాకుసుమ శోభిత జాలంబులను గల్గిన యనేక వనరాజంబులు నిర్మించువారు తోటకాపులనియు

(౭) ఆతోటలయందుగల చెట్లను గాపాడు వారు చెట్లకాపులనియు వీరినే చిట్టిపుకాపులని తెలియవలెనని యెదరు

[౮] (ప్రత్తి)చేలను వేసి గాపాడువారు ప్రత్తికాపులనియు,

(౯) పైరుపంటలు జాగ్రతగానుండునటుల వాటియందు గల సాధనములను పరిశీలించు యుదయుండువారు, పంటకాపులనియు,

(౧౦) ప్రథమమున నద్యకూలము లేని సాకలు నిర్మింపబడినాట రక్షకులై కాపాడువారు పాకనాటికాపులనియు

(౧౧) వీరి వారి (రాజు) సమక్షమున ఖడ్గముబూని కాపులగా నుండి వారు వీరిని లేక ఎలమ వెలమకాపులనియు

౧౨ కాపువీరు, వెల్లగులకు ఉదయాస్తమయ పర్యంతము లగు దేహపరిశ్రమానుకూలముగ శస్త్రాస్త్ర ప్రయోగంబును కుస్తీ టవుదండ యను ముగుదండము మొదలగు పదిరకముల దండంబుల విసురువిద్య యు మొదలగువవి శత్రు యుద్ధకరచయితగల్గి వీరులై యుండుటయేగాక సైన్యసాధనానుకూలవిద్యను సహాయ ప్రధానులు వీరు దండనాయకులనియు సాహసికులనియు

ఇట్లు ద్వాదశ వృత్తులుగల పన్నెండు తరగతులకాపువీరులు భూమిని స్వాధీనమందుంచుకొని సర్వప్రాణుల కాధారమగు సస్యసాధనములొసగు కృషికులవరె రాజులు భూపతులని విశేషనామములను బొందిరి, [రాయుడు - గంగ - జలము] భూ - భూమి] పతులు - అధిపతులు)

First Bhumi Palakudu or Saviour of the earth వ్యవసాయమునకై భూమినెల్ల స్వాధీనము చేసికొని కృషిసల్పి భూమిపాలకుడని కీర్తిగాంచిరి

మున్నరు కాపువంశజులు నొక్కొక దేశమున నొక్కొక పేర పిలువబడి చరిత్రాంశములచే నేడిక్క లేక విరెల్లనొకరె యని స్థిరపడుచున్నది.

(౧) తొండమండలమున నివసించినవారు లేక పల్లవ ప్రాంత్యమున యుండువారు చెంగల్పట్టు ఉత్తరార్కాటు జిల్లాలలో నుండువారు వీరెల్లరులు ముదాలియార్-రెడ్డినాయనార్ యని పిలువబడుచున్నవారు

(౨) చోళియవారు లేక చోళియ చోళప్రాంత్యస్థులని పిలువబడువారు తంజానగరం తిరుచనాపల్లి జిల్లాలయందు గలరు.

(౩) మున్నరుకాపులను (లేక మున్నూరు కాపు) నైజాం రాజధానియందు (౧౪౫౦౦౦) సంఖ్యగలరు.

(౪) పాండియన్ పాండినులు అనువారు మధుర తిన్నవెల్లి యందుగలరు.

ఈ ప్రాచీనవంశజుల చరిత్రయను నామాంతరముగల చంద్రవంశజుల చరిత్ర త్వరలో ముద్రింపబడుచున్నది. అందు యనేకాధారముల జూపనైనవి. వ్యాసమునకు తావని స్థూలముగ వ్రాయనైనది

దగ్ధ గ్రంథాలయము

(శ్రీ శేషాద్రి రమణకవులు)

కొత్తపల్లి వేంకటరమలక్ష్మీనారాయణ శాస్త్రిగారిచే గొలది సంవత్సరముల క్రింద స్థాపింపబడిన శ్రీ దేశోద్ధారక గ్రంథ నిలయము దగ్ధమైనందులకు ప్రతి భాషాభిమానియు సంతాపపడక యుండ జాలడు. మన్నెపు ప్రాంతములందు నెలకొనబడి పాలించిన తాలూకాలో విద్యావ్యాప్తి మిగుల తక్కువ. విద్యార్థి మానులతో పాటు గూడ స్వల్పము. ఈ పరిస్థితులలో ప్రజలయందు భాషాభిమానము భాషాభిరుచి నుదయింపజేసి శర్మగారు కుక్కునూరు వంటి చిన్న గ్రామమున ౨౫౦౦ పుస్తకములతో గ్రంథ నిలయమును వికాసింపజేసినటు పత్రికలలో జదివినప్పుడెల్ల సన్మయ పడువారము

శర్మగారు గ్రంథ ప్రకాశకులను కవులను, దాతలను సందర్శించి వెలను బట్టి ధనము వ్యయించి వేలకొలది గ్రంథములు సేకరించిరి. గ్రంథాలయ సేవకై సర్వశక్తులను ధారవోసిరి. రాజకీయ రంగమును విరమించుకొని స్వల్పవేతనముతో జీవయాత్ర నడుపుచు గ్రంథాలయాభివృద్ధియే స్వస్వార్థముగా భావించి శక్తి కొలది భాషాసేవ గావించిరి. మహాపురుషుల జయంతులు, వార్షికోత్సవములు ప్రముఖుల యుపన్యాసములు గ్రంథాలయ పక్షమున వైభవములు జరిపించిరి. బూర్గంపాడు, అశ్వరావుపేట మున్నగు తావులగల గ్రంథనిలయములకన్నింటికిని శ్రీ శర్మగారి దేశోద్ధారక గ్రంథ నిలయము మాతృసంస్థ. పవిత్రమగు నీసంస్థ కొంతకాలమున పరశురామ ప్రీతియగుట గ్రంథాలయోద్యమమున కెంతయేని లోటు తప్పని యనిక తప్పదు.

శ్రీ శివరామ శాస్త్రిగారు దేశోద్ధారక గ్రంథాలయ వార్షికోత్సవము జయప్రదముగా నిర్వహించిరి. తాటిపాకలో నుండి గ్రంథ నిలయమును స్థిర గృహమునకు జేర్చు టకై ప్రజల ప్రోత్సహించిరి. ఆ దినము గ్రంథాలయ భవనమును గూర్చి నిర్దిష్టముగా జెప్పిరి. స్థిరగృహము నమరించకుండుట చేతనే ఈ యమూల్య గ్రంథాలయము కీట్టి గొప్పవ్యాపద కలిగినది.

శర్మగారు గ్రంథాలయము దహనమగు నీ పరిస్థితిని జూచి వారంతము కన్నీరు కార్చిరట. అనంతరమీ పరిస్థితిని గాంచి భస్మరాశులను గన్నంట గడిపిరట. పాటలు గ్రంథాలయ రక్షణము శ్రద్ధ జూపలేదట. ఇది సహింపరాని సంగతి. అమూల్య గ్రంథాలయము కోల్పోయిన వారలను నిండ సంతాప భాజనులను గావించి ప్రయోజనము లేదు. శర్మగారు తాము పొందు వ్యాకుల తపమునకు ఈ క్రింద (వారి మాటలలోని) యంశములు నిదర్శనము కాగలవు.

"మార్చి ౨౦వ తేదీ అర్ధరాత్రి వేళ గ్రామములో నిప్పంటుకొని అనేక గృహములు పరశురామ ప్రీతియైన సందర్భమున ౭౫౦౦ గ్రంథములుగల శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము పత్రికా సంపుటము సామానులు దగ్ధమై నామరూపములు లేకుండ పోయినవి. నిజాము రాష్ట్రమున భాషా విషయమగు నా జీవితము ఇంకటితో పరిసమాప్తి యయ్యెనాయను నటుల విపత్తు దాపురించినది. నేను కోపురమున్న యింటి సామాను యావత్తు తగులబడి పోయినది. దీనిని సమర్థింప తగిన యత్నములు జరుగుచున్నవి. అభిమానులందరు పడి యొంత యేడ్చితేనేమి?......... పుస్తక పత్రికాసముకన్న నన్ను.........గ్రంథాలయములో నిమోగించిన నా జీవితము దానితో ధారపోయినను. కాని ధ్యేయములో ఓడుగల్లు మానవ కొండ గ్రంథాలయములలో నా సేవ నశించినచో సర్వస్వము ధారపోయినను"

స్వతంత్ర పరుషుడగు శ్రీ శర్మగారిని ఆదరించుట భాషాభిమానులకు విధి. వారు గ్రంథాలయమునకు గావించి న సేవ ముదమ్రితి పత్రికల వలన ఆంధ్రదేశము గ్రహించి యున్నది. ఇంకను గ్రంథాలయనిర్మాణ.........తృష్ణ వీరికి దీరలేదు. ఏ గ్రంథాలయాధికారులైన వీరి జీవితము గ్రంథాలయోద్యమమునకు వినియోగింప జేయుట ధర్మము. రాష్ట్రీయ గ్రంథాలయములకు ఆర్థిక పరిస్థితులనుకూలముగా లేవు గాన అది యసాధ్యమని తోచినచో వారికి గ్రంథాలయపు నిర్మాణమునకు తోడ్పడుట యత్యవసరము

పల్లెటూరిలో ఏ పాటని గృహమేని కాలినచో పరిచయ లేగాక ప్రజలందఱు తోడ్పడి దానిని మరల నొకయింటిని జేయుదురు. శర్మగారు గ్రంథాలయ పునరుద్ధరణమునకు దీక్షవహించిరి గావున గ్రంథనిలయాధికారులు తమ స్వాధీనములోనున్న జంట ప్రతులలో నొక్కొకటి పంపుదురు. కవులు గ్రంథకర్తలు ఉచితముగా దమ ప్రచురణముల నొసంగియు తోడ్పడి శర్మగారిని సంకల్పసిద్ధులను గావించుట ఆత్యవసరము. గ్రంథాలయ పునరుద్ధరణమునకు మేము ౨౫ రూ విలువగల గ్రంథములనుగాని పత్రికా సంపుటములనుగాని ఈయ సంకల్పించితిమి. ఇటులే భాషాభిమానులు శర్మగారి భాషాభిమానము సేవాదీక్ష పరికించి పాలించ వలెనుయున అమూల్య గ్రంథనిలయము మరల నుద్ధరింపబడుట దమ సహాయ సానుభూతులు పత్రికాముఖమున బ్రచురింప బ్రార్థితులు.

ప్రకటన

దిం జాకీబు న్యూ నైస్ మిల్ కంపెని ఖస్బా ఎల్లారెడి జిల్లా నిజాబాదు.

౨౭ అర్ది బెహిష్టు ౧౩౪౦ ఫసలి తేదిన సమావేశపరచిన సభలో కంపెనీ సభ్యులలోనుండి క్రింది మెంబర్లు కంపెనీ సభ్యత్వమునుండి హిస్సామునా ఫాలనుండి నిజుదల పెట్టుకొనుటకై వ్రాతపూర్వకముగా తెలియపరచి యున్నారు.

౧. సత్యనారాయణగారు.	౦/౭
౨. నర్సింగ్ రావుగారు	౦/-
౩. పాపమ్మగారు	౦/-
౪. విశ్వనాథంగారు	౦/౦౬
౫. బాలాజీ నారాయణగారు	౦/౦౬
౬. యెర్రం రామలింగయ్యగారు	౦/౦౬

కావున ఇందు మూలమున ఎల్లరకు తెల్య పరచడం యేమనగా పై వారితో కంపెనీ పక్షము నుండి లేక కంపెనీ పేరున ఏవిధమైన ఇచ్చిపుచ్చుకొనుటగాని వ్యవహారమును జరిపియుండినవారు ఒక వారం గడువులోపుగా కంపెనీ ఆఫీసుకు వచ్చి తమ లెక్కలు మొకాబిలా చేసుకొనవలెను. ఏ విధముగ వారము ముద్దతు గడచిన యెడల కంపెనీ ఇచ్చు బాకీ మొత్తములకు బాధ్యులై వహించ నేరదు. ఖాతాదారులు వగైరాలు కంపెనీకి జెల్లించు బాకీలున్నయెడల ఏవిధముగ్గైన ఆదాయి చేయుటకు బాధ్యులుగా నుండెదరు.

ఇట్లు
కంపెని సభ్యులు.

కుక్కునూరు

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయ పునరుద్ధరణము

గౌతమీ తీర్థమునకు నిచ్చటి శ్రీ దేశోద్ధారక ఆంధ్ర భాషా నిలయము నామరూపము లేకుండ పరశురామ ప్రీతియైన సందర్భమున గ్రంథాలయమును భవన నిర్మాణముతో సముద్ధరింప నాలోచించుటకుగాను ఈ చైత్ర బ ౩ గురువారము రోజున బ్ర. శ్రీ చిలుకనూరు సుబ్బారావు గిర్దావరు గారి యధ్యక్షత క్రింద జరిగిన సమావేశములో యీ దిగువ తీర్మానములు గావింపబడెను.

[౧] దైవికముగా గ్రామములో అగ్ని ప్రమాదము తటస్థించి నిలయ గ్రంథము లన్నియు పరశురామ ప్రీతియై మితిలేని నష్టము సంభవించినందులకు యీ సభవారు మిక్కిలి విచారించుచు దీనిని భవన నిర్మాణముతో సముద్ధరింప దృఢ సంకల్పమును యీ సభవారు వెల్లడించుచున్నారు.

[౨] ఈ దగ్ధ గ్రంథాలయ పునరుద్ధారణమునకు గాను తగిన ద్రవ్య సహాయమును గ్రహించి తోడ్పడ యీ సంస్థాన ప్రభువర్యులను ప్రార్థించుచున్నారు.

[౩] వెనుకబడియున్న యీ సంస్థానాంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి అద్భుత ప్రబోధము గావించి నలుమూలలనుండి భాషాసేవ యొనరించుచు వెలసిన ప్రత్యేక స్థితిని సమూలముగ నశించుటచే యీ గ్రంథాలయ పునరుద్ధారణ ప్రయత్నములకు కేంద్ర సంఘమువారు తగిన సహాయ సానుభూతుల జూపి ఆంధ్రనిధుల నుండి తగు ద్రవ్య సహాయ మొసంగి తోడ్పడ యీ సభవారు ప్రార్థించుచున్నారు.

[౪] ఈ నిలయ భవన నిర్మాణమునకు గ్రంథాలయ సముపార్జనమునకును తగిన విరాళము లొసంగి తోడ్పడ నిజాం రాష్ట్రమునగల సంస్థానాధీశులు జాగీరుదారులు పత్రికాధిపతులు ఉద్యోగస్థులు కోరబడుచున్నారు.

[౫] ఈ ప్రయత్నముల కొనసాగించుటకుగాను విరాళముల వసూలుచేయ దీక్షవహించి సంస్థాన మధ్య గ్రామాలయందు పర్యటన సలుపుటకుగాను యీ క్రింది ఉపసంఘము నియమించనైనది.

[౧] వేలూరి సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షుడు
[౨] కొ. వెం. రా. ల. నా. శర్మగారు కార్యదర్శి
[౩] కొణారు సీతారాంరావుగారు } సహాయ
[౪] రావి భద్రయ్య చౌదరిగారు } కార్యదర్శులు
[౫] రవి చిన అప్పయ్యగారు
[౬] చిన్నపాల ధర్మారావుగారు

విలయముచో వెనుకనుండి మరికొందరిని సభ్యులుగ జేర్చుకొనవచ్చును.

[౬] ఈ ఉపసంఘమువారు స్థానికులనందరి కలుప వగైరా సహాయముల బొందు భవన నిర్మాణమునకు ఈ వైశాఖ శు ౫ ల రోజున శంఖుస్థాపన జరుగునటుల తగు శ్రద్ధతో ప్రయత్నించ కోరబడుచున్నారు.

ఇంతవరకు నిలయ పునరుద్ధారణ నిధికి వాగ్దానములు

[౧] కొణారు అప్పారావుగారు	రు. ౫౦
[౨] చిలుకనూరు సుబ్బారావుగారు	౨౫
[౩] రవి భద్రయ్య చౌదరిగారు	౩౦
[౪] రావి చిన అప్పయ్యగారు	౨౫
[౫] చిన్నపాల ధర్మారావుగారు	౨౦
[౬] మాదిరాజు లక్ష్మీనరసింగారు	౧౦
[౭] ఒక భాషాభిమాని	౧౫
[౮] తొ ప్ర నరసింహారావుగారు	౧౫
[౯] అనంతరావు సోమయ్యగారు బాలనాగ (ఆకుల సమాయము నకు)	౨౫
మొత్తము	౨౧౫

ఇతర ఆంధ్ర మహాశయులు వెల్లరు తోడ్పడ ప్రార్థితులు.

కుక్కునూరు } కొ. సీతారాంరావు
కొ.. నరసింహపోస్టు } సహాయ కార్యదర్శి

రంభా సంభోగము

మంగళగిరి వీరరాఘవయ్య గారు

ఈ లోకములో యజ్ఞయాగాది క్రతువులు చేసిన స్వర్గలోకములో "రంభా సంభోగము" ను కనియుంటూరు. ఈ విషయము మన మతగ్రంథములయందు చెప్పట, తెలుపబడినదో, యిందుగల మహోన్నత్వమును యే సోమయాజిగారైనా చదువరులకు తెలిపిన, భూలోక రంభా సంభోగ సుఖము నందు తనివితీరనివారు స్వర్గలోక రంభా సంభోగమునకై ప్రయత్నించియుందురు. యుద్ధములో చచ్చిన వీరునికి వీరస్వర్గమున రంభాసంభోగము గలుగు నంటారు. యజ్ఞ మొనర్చిన సోమయాజుల వారికిని, యుద్ధములో ప్రాణముల గోల్పోయిన రసపుత్రవీరునికి, గోమాంస భక్షణమునందు తనివితీరక, పారిపోవుటకు తెన్ను గానక చచ్చిన తురక సిపాయికి, యొక్క బాంబు ప్రేలునకు ఆహుతియైపోయిన కిరస్తాని సోల్జరుకు కూడా వీర స్వర్గములోని రంభా సంభోగమే గలుగునా? అసంఖ్యాకులగు యుద్ధవీరు లందరికిని, ధనికుల యాచించి తెచ్చిన సొమ్ముతో యాగ మొనర్చి, మిగిలిన సొమ్ముతో సోమిదేవమ్మకు సొమ్ములు చేయించిన, భూలోక రంభల భోగములచే తృప్తి జెందిన సోమయాజులు గార్లకందరకును ఒక్క రంభయొక్క సంభోగ సుఖమేనా? లేక అందరికి, అందరు రంభలు యూర్వసులు దేవలోకములో యున్నారా? సోమయాజిగారి కొడుకు, అల్లుడు, మరది, తమ్ముడు, తండ్రి, మొదలగువారు కూడా యజ్ఞములు జేసిన వారందరు ఒక్క రంభయొక్క పొత్తుగాండ్రేనా? యీ లోకములో వేశ్యల పొత్తుకొరకై వావివరసలు, జాతి భేదములు పట్టింపులేక వసుచుకొను చున్నారము. "సర్వము జగన్నాథము" స్వర్గలోకములో మాత్రము జాతిమత విచక్షణ రంభా సంభోగ సుఖమున కలదని తలంచుచున్నారా!

యజ్ఞాదికోటియైన యింద్రునికి భార్యయైన శచీదేవి యుండగా యూర్వశిని యెంతపుడు [illegible] నుంచుకొని నిండు కొలువుదీర యుండగా స్వర్గలో [illegible] నాట్యమాడించి. రంభా యూర్వసులను సంభోగమునకై వినియోగించుకొందురని, యీ సోమయాజులు, చయనులు వారందరికిని యిచ్చివేస్తారు గాబోలు. తండ్రి యజ్ఞము చేసినచో తండ్రికి యొక దినము కొడుకు యాగ మొనర్చినచో, కొమారునకు మరునాడు భావమరది చయనులుగారికి మరొకదినము, యుద్ధములో గతించిన రసపుత్రవీరునకు వేరొకదినము, తురక సిపాయికి మరొకనాడు, కిరస్తాని సోల్జరునకు వేరొకదినము అని నియమిస్తారు గాబోలు. లేకపోతే పాలసముద్ర మథనమున బుట్టిన నాక వేశ్యల నందరిని వినియోగించు కొమ్మంటారు గాబోలు. అదియును గాకపోతే యీ లోకములో యుండే వీధివీధి రంభలను, యింటింటి యూర్వసులను వేశ్యల నందరిని స్వర్గలోకానికి ఎగుమతిచేస్తారు గాబోలును. లేక యిక్కడ వేశ్యల పొత్తుగలిగిన సోమయాజులకు, చయనులవారికి మాత్రమే అక్కడ రంభను ఏర్పాటు చేయునో, వేరొకవిధముగా యీ లోకములో వేశ్యల పొత్తు దొరకదో, దొరకనో సుఖ సంకట వ్యాపారములచే తృప్తినొందని వారికి మాత్రమే తనలోకములోని నాకవేశ్యలను పొందుమని చెప్పునో యూహింప జాలము.

పాఠకులారా! యింతటితో నసుగు జెందక "రంభా సంభోగ" మనగా ఏమో యింకొక అధ్యాత్మిక భావమేమైనా గలదేమో యూహింపుదము. లోకపాలకుడగు యింద్రుడు, తన లోకమున తుచ్ఛ సుఖములకు తావొసగునా? జనతలకు ఎట్టి బాధలు లేక, ఎట్టి సుఖములు లేక, సదా భగవదారాధనయందే చింతగలిగి వారి మనస్సులను భగవంతుని యందు లీనముగుటయే యూర్వశి సంకేతమునందు "రంభోర్వసులవంటి నాకి స్త్రీలు యున్నయెడ, వారిగల స్వర్గ్య గానములచేత మనస్సును పరమేశ్వరునియందు లీన మొనర్చుటయే. "రంభయొక్క సంబంధమైన యోగమే" రంభా సంభోగమని కొందరు తలంచెదరు. అట్టి ఆధ్యాత్మిక యోగా రంభా సంభోగమును కోరుచూ, యీ లోకములో వేశ్యల సంభోగమును కల్పాటయి వారి వృత్తిగీతాభినయముల నోలలాడుచున్న, సోమయాజులు, చయనులు వారు యజ్ఞములు చేయుదుమని ప్రజలను వంచించుట మిక్కిలి విచిత్రము. యిట్టివారు రంభా సంభోగమునకై యాగములు చేయ నక్కట్టుచో యీ నిజాము రాష్ట్రమున భాగ్యనగరము లగు హైదరాబాదు, సికిందరాబాదు మొదలగు పట్టణముల లోని ధనికులు, వైశ్య శిఖామణులు యనేకులు, విద్యా వ్యాపకమునకుగాని, యే సంఘ సంస్కరణమునకుగాని, యే దేశ రక్షా ప్రచారమునకుగాని, విరాళములనడిగిన అనుమానములు గలుగును. గాని, యిట్టి యజ్ఞములకనడిగిన గాని కంటె నెక్కువగా నిత్తురు.

యజ్ఞ యాగాది క్రతువుల వలన కలుగు రంభా సంభోగ మెట్టిదో, అందుగల లాభము లెవ్వియో, తాము పొందబోవు సుఖ మెట్టిదో, యాచరించువార్గ, మెట్టిదో ఏ సోమయాజులు గారైన పాఠకులకు తెలిపిన బాగుండును.

ఇప్పటి కళావంతులు (భోగమువారు) రంభోర్వసుల సంతతివారనియు, వీరి గోత్రములు వారికి చెందియున్నవనియు, యిప్పటి యింటియింటి యూర్వసులకు, వీధివీధి రంభలకు పోల్చి, వీరి వృత్తి అనాదినుండి వచ్చినదనియు. వీరికి భర్తయే లేక చూచినవానిని భర్తగా గొనవచ్చుననియూ, వీరి వంశ వృత్తి వ్యభిచారము గాదనియూ, వచింపుట మిక్కిలి హేయము. హిందూ సంఘమున వ్యభిచారమునకై యొకజాతి వారినిగా స్త్రీలను నిర్ణయములకు బలియొసంగు యాచారము మానవుల యభివృద్ధికి వేరుపురుగు వంటిదని గ్రహింపకుండుట మిక్కిలి శోచనీయము. స్వర్గలోక రంభా సంభోగమునకై వేలకొలది ద్రవ్యము ఖర్చుచేసి పిండివంటలతో మిద్దె మేడలను కట్టించుచున్న విప్రుల మేపుటకంటె, యీ భాగ్యనగరములో వైశ్య యువకులను, ధనికులును, యీ భోగము వారికై ఎంతో సొమ్ము వ్యయముచేసి తమ యభివృద్ధిని చెరుచుకొనుచున్నారో గమనించి, యిట్టివారు భ్రష్టులై పోవుటకు వేరుపురుగులవలె నిలిచియున్న యీ వ్యభిచార కూటమును సంస్కరించి భగవత్ ఖండమున స్త్రీలు మానము నమ్ముకొని జీవించు నాచారమును నిర్మూలింప ప్రయత్నించెదరు గాక.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

ఏర్పాటు మూలధనము రు ౩,౩౬,౨౬,౧౦౦
చెల్లింపబడిన మూలధనము రు ౧,౬౮,౧౩,౫౦౦
రిజర్వుడ్ అండు కాంటిన్జెన్సి ఫండు రు ౮౬,౫౦,౦౦

హెడ్ ఆఫీసు: బొంబాయి. ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.
స్థానిక శాఖలు — హైద్రాబాదు, సికింద్రాబాదు

కరెంటు డిపాజిట్సు:— లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీరొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచు కొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాజిట్సు:— లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలి రొక్కముల యందునుండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩½ రూపాయలివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు నెలకు నూటికి ౪ గూ వడ్డీ. ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సుడ్ అండు షార్టు డిపాజిట్సు.—

నిలువ పెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలము వరకైనను నుంచునట్టిదైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్సు, క్యాష్ క్రెడిట్లు. తగిన జమానతుమీద అందరికి తగినవడ్డీ ప్రకారమివ్వబడును స్టెర్లింగ్ డ్రాఫ్ట్సు టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్సు కరుగా హైద్రాబాద నుండి యివ్వ చేయబడును బంగారు కడ్డీలు ౧౦ తులములు లేక ౫౦ తులముల బరువు కలవియు చక్రవర్తి గారి ముద్రలు మార్కు లవి అమ్మబడును

సేఫ్ కస్టడి: ముద్రవేసి పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకి వ్యవహారము జరుప బడును

కావలయును

నిజాం రాష్ట్రములో ప్రతి జిల్లా తాలూకాలలో చీఫ్ ఏజంట్లు సబ్ ఏజంట్లు

నెలకు రు ౧౦౦ లు, రు ౫౦ లు జీతములమీద కావలయును

శుద్ధ దేశీ భీమా కంపెని దేశీయులచే పరిపాలించబడుచున్నది.

వివరములకు.—

వి. క. రాఘవయ్య అసిస్టెంటు సెక్రటరీ
క్రెసెంటు ఇన్షూరెన్సు కంపెని లిమిటెడ్ వరంగల్లు

దక్కన్ హేరాయిల్ (రిజిస్టరు)

ఇది దేశీయపరిశ్రమలలో ప్రథమ పేరెన్నికగన్న తైలము. దీని లాభములను గమనించి విద్యాపహారులకు డాక్టరులు, వైద్యులును ఉత్తమరావులును దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికేట్లు నొసంగియున్నారు. బెంగుళూరు ప్రదర్శనమున స్వర్ణపతకము బహుమానముగ నొసగబడినది ఈ నూనెయొక్క దినదినాభివృద్ధిగాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి ఇంకను చేయుచున్నారు కనుక మా నూనె కొనునప్పుడు నకిలీ నూనెలనుండి జాగ్రత్తపడుటకు "దక్కన్ హేరాయిల్" పేరును, ఇరువురు స్త్రీలు గీతల వస్త్రములతో కూర్చుండియున్న పటముగల ట్రేడ్ మార్కును, పరిశీలించవలయును. నాలుగు ఔన్సుల సీసా ప్రతిచోట ఖర్చులుగాక ౧౪ అణాలకు లభించును

మేనేజరు దక్కన్ హేరాయిల్ కంపెనీ
Deccan Hairoil Co పురానా హవేలీ వెనక హైద్రాబాదు.

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్ గీకర్ గౌలీగూడెం పుత్లీబావి, హైద్రాబాదు
B. G. Chemal gikar

వెలువడినది. వెల ౪ అణాలు మాత్రమే

గ్రామజనదర్పణము

గ్రంథకర్త
సురవరము ప్రతాపరెడ్డిగారు

పల్లెటూరివారెట్లు వృద్ధికిరాగలరు. వారికి తెలుసుకొనదగిన యంశములన్నియు తేటమాటలతో వ్రాయబడియున్నవి. కాలక్షేపము. ప్రతి యొక్కరును వెంటనే తెప్పించుకొనవలెను. ... పోస్టుఖర్చులు ప్రత్యేకము. గోలకొండ పత్రికాలయము తూప్రుబజారు హైద్రాబాదు

ఉచితము

నిజాంరాష్ట్ర గ్రంథాలయములకు మాత్రమే! "శ్రీ శ్రీ పింగళి జనార్దనరెడ్డి గారి జీవితము: రచనలు" అను తెనుగుగ్రంథము. నిజాంరాష్ట్రమందలి గ్రంథాలయముల కన్నిటికిని ఉచితముగా నిచ్చుటకై శ్రీయుత పింగళి వేంకట రామారెడ్డి దేశముఖుగారు అనుజ్ఞ నిచ్చియున్నారు. కావలసినవారు వెంటనే మా గోలకొండ పత్రికాలయమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మేనేజర్
గోలకొండపత్రిక

రాత్రింబగలు మోటారు లారీలు లభించును
కరీం మోటారు లారీ
ఓ. న. ౫౬౭౮ నాంపల్లి స్టేషను రోడు హైద్రాబాదు

మేలైన ఎలక్ట్రిక్ సామానులు సరసమైన ధరలకు దొరుకు స్థలము:—

ఎం. సత్తయ్య జనరల్ మర్చంటు

తూపుబజారు అంగ్రేజి పోలీసుస్టేషనువద్ద
హైద్రాబాదు (దక్కన్)

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్ర దినపత్రిక సంవత్సరము చందా	రూ ౨౪ ౦ ౦
,, అర్థ సం॥ చందా ౧౪ ౦ ౦ నెల చందా	రూ ౨ ౮ ౦
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా	రూ ౪ ౧౨ ౦
భారతి సచిత్రమాస పత్రిక సం॥ చందా	౬ ౦ ౦
గృహలక్ష్మి పత్రిక ,, ,,	రూ ౪ ౧౨ ౦
రాణీభవాని ప్రత్తినాల	రూ ౧ ౦ ౦
ఆత్మకథ మహాత్మా గాంధీ గారి జీవితము	రూ ౧ ౪ ౦
నిష్కామయోగ భగవద్గీతమహాత్మ గాంధిగారికృతము	౦ ౮ ౦

మావద్ద సకల గ్రంథములు దొరుకును పుస్తకములు వి. పి. గా తెప్పించుకొనువారు సగము పైకము ముందుగ మనియార్డరు ద్వార పంపించవలయును. పుస్తకముల కొరకు వ్రాయువారు జవాబుకొరకు వ్రాయునిచో జవాబు వ్రాయబడును.

నా. గౌరిశంకరవర్మ అండుకో
560 వసిడెన్సి, పెద్దగడియారము చౌరస్తా దగ్గర
హైద్రాబాదు దక్కను

వ్యక్తులందరిచే
విక్రయించబడుచున్నది
ఆతంక నిగ్రహ మాత్రలు

ప్రపంచమంతటను ప్రసిద్ధికెక్కినది. మొదడులంపట, మలబద్ధకము, మానసిక, శారీరక బలహీనత మొదలగునవి దీనిచే పటాపంచలగును.

32 మాత్రలుగల బుడ్డి 1-కి ధర రు. 1-0-0

పూర్తి వివరములు గల మా క్యాటలాగునకై వ్రాయుడు.

ఇనాం! కామశాస్త్రము. ఇనాం!!

ఆతంక నిగ్రహ ఫార్మసీ

2౦, బ్రాడ్వే మద్రాసు.

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 శ్రీ ఆర్. మూర్తి రబ్బరు స్టాంపు మేకరు & స్టారిపేరర్ గాలిగూడ

2 నా॥ కాశీశంకరవర్మగారు రెసిడెన్సీబజారు

3 టి. ధర్మయ్యాచార్యులు గారు భువనగిరి జి॥ నల్లగొండ

REG No N 46

Reg. No. M. 2185

గోలకొండపత్రిక

(తూపు) బజారు హైదరాబాదు దక్కను.

సంవత్సరము చందా

రు. ౭—౦—౦

అర్ధ „ ౩—౧౨—౦

విడి పత్రిక ౦—౧—౪

Printed and published by G. B